...Regd. No. 3152 ప్రతి 3 అణాలు 18-8-50 శుక్రవారము

# జమీన్ రైతు

ఈ వారంలో—
- నేలటూరువర్లైన దారి...
- నెల్లూరు పవర్ హౌసు
- మా సంస్కారములు...
- వశిష్ఠుల సమాధానం
- అంటుంటారు....

సంపుటి 22 | సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు | సంచిక 33

# టాండన్‌ను పోటీలేకుండా తీసుకరావడానికి ప్రయత్నం?

## రంగాగారికి కార్యదర్శిత్వం?

## రంగాగారు కార్యదర్శి పదవికిపోతే, రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షస్థానం ప్రకాశం పంతులుకు దక్కుతుందా?

జాతీయ కాంగ్రెస్ అధ్యక్ష పదవి పోటీనుండి ఆచార్య రంగాగారు విరమించుకొన్నారు. నామినేషన్ ఉపసంహరించుకోబడింది.

బాబు పురుషోత్తమదాస్ టాండన్‌ను పోటీ లేకుండా ఎన్నిక చేయించుటకు సర్దార్ పటేల్ వర్గీయులు తీవ్రంగా కృషి చేస్తున్నారట. ఈ కృషి సఫలం కావచ్చునని, టాండన్ చివరకు పోటీ లేకుండా ఎన్నుకోబడవచ్చునని, పోటీ వుండినా ఆయనే విజయం సాధించవచ్చునని తెలుస్తున్నది.

టాండన్ అధ్యక్షుడయ్యే పక్షంలో, కార్యదర్శి స్థానాలు రెంటింనుండి మూడుకు పెంచబడునని, అందులో ఆచార్య రంగాగారు, ప్రధాన కార్యదర్శిత్వం వహించవలని కోరబడవచ్చునని తెలుస్తున్నది.

ఆచార్య రంగాగారు అఖిలభారత కాంగ్రెస్ కార్యదర్శి అయ్యేటట్లుంటే, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్ష స్థానానికి మంత్రి వర్గానికి వ్యతిరేకంగా ప్రకాశం పంతులుగారిని పోటీ పెట్టవచ్చునని అనుకుంటున్నారు.

—మా విజయవాడ విలేఖరి.

## పి.సి.సి. ఎన్నికల తేది

—✱—

జాతీయ మహాసభలో 18 తేది జరుగవలసిన పి. సి. సి. ఎన్నికలు నిరవధికంగా వాయిదా వేయబడినా, తిరిగా ఈ నెల 25 తేదీన జరుగవచ్చునని భావించబడుతున్నదని మా విజయవాడ విలేఖరి తెలియజేస్తున్నారు.

నాసిక్ కాంగ్రెస్ మహాసభ తేదీలు మారినవి గాబట్టి, యీ లోపునే ఆంధ్రలో ఎన్నికలు పూర్తి చేస్తారని, నాసిక్ కాంగ్రెస్‌లో ఆంధ్రకు కూడా ప్రాతినిధ్యముంటుందని తెలుస్తున్నది.

యిప్పుడు వ్యక్తిగతంగా కనిపిస్తోంది ... రాష్ట్ర కాంగ్రెస్ సభ్యులుగా కూడా ఎన్నుకోబడడం

—తరువాయి 6 వ పేజీలో

## నెల్లూరు పి. సి. సి. ఎన్నికలు

# 13 స్థానాలకు 35 మంది పోటీ

## ఎన్నికలు వాయిదా: అల్లూరుస్థానం నాసిక్ సభలలోపల ఎన్నికకురాకపోవచ్చు

నెల్లూరు జిల్లాలోని 16 రాష్ట్ర కాంగ్రెస్ సభ్యత్వ స్థానాలకు 73 నామినేషన్లు దాఖలయ్యాయి. అందులో ఆత్మకూరు జి. వెంకటయ్య నామినేషన్ చెల్లదని రద్దుపరచబడింది. కొరత 72 లో 34 మంది ఉపసంహరించుకొన్నారు, ముగ్గురు పోటీ లేకుండా ఎన్నికయ్యారు, 35 మంది పోటీ చేస్తున్నారు.

పోటీ లేకుండా ఎన్నికైనవారు:-

సూళ్లూరుపేట: వేనాటి వెంకటరెడ్డి
ఆత్మకూరు: బెజవాడ రామిరెడ్డి
కవిగిరి: ఏ. సి. సుబ్బారెడ్డి

* * *

### వెంకటగిరి

యాదవకులంలో ముసలం పుట్టినట్లు, యిక్కడ గురుశిష్యుల మధ్యనే ముసలం పుట్టింది. ఇది వెంకటగిరి ప్రజలకు శ్రేయోదాయకమే! ఇప్పుడైనా ప్రజలు కళ్లు తెరుచుకుంటే మేలు. ఇక్కడ బహుశా వెంకటస్వామిరెడ్డి గెల్వవచ్చు. యీ ఓటు ప్రకాశంగారు లేకపోతే రంగాగారికి రావచ్చు.

* * *

### గూడూరు

నుర్జటి తమ్ముడు భద్రయ్య, వైన్ ప్రెసిడెంటు శ్రీనివాసులురెడ్డిగారలు పోటీ చేస్తున్నారు. ఇది రెండూ వంగల్లు, ఏ. సి. పట్టాభిరామయ్య బహుశా శ్రీనివాసులురెడ్డిగారు గెలుస్తారేమో. ఎవరు గెల్చినా ఓటు మాత్రం మంత్రివర్గ పక్షానికే.

* * *

### రాపూరు

గంగిశెట్టి, ఈశ్వరయ్య పోటీ చేస్తున్నారు. ఈశ్వరయ్య మంచివాడు. ఇతనే గెల్వవచ్చు. ఇది మంత్రివర్గ పక్షం. గంగిశెట్టి గెలిస్తే ప్రకాశం గారికేగాని, రంగాగారికి రాదు.

* * *

### నెల్లూరు పడమర

బొమ్మ శేషురెడ్డి, ముసునూరు కోదండరామిరెడ్డిగారలు పోటీచేస్తున్నారు. ఇందులో ఎవరు మేలో, ఎవరు కీడో తేల్చడికే ఎరుక. బొమ్మ గారికే ఎటు బాధముండే అటు మొగ్గుతుంది. కోదండరామిరెడ్డి గెలిస్తే గోపాలరెడ్డిగారు చెప్పినట్లు పోతుంది. బొమ్మ రాజకీయాలుమాత్రం

ఎన్ని పక్షాలుకూ తెలుసు.

* * *

### నెల్లూరు దక్షిణం

వంగల్లు కోదండరామిరెడ్డి, కాంగ్రెస్‌పేట తిరుగబడి తోకటెన కండరపు హనుమారెడ్డి, పెండ్యాల జిల్లాబోర్డు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేసిన రామిరెడ్డి వరదరాజురెడ్డి పోటీచేస్తున్నారు. గతజిల్లాబోర్డు ఎన్నికలలో నడిచినట్లే, యిప్పుడూ నడిస్తే వంగల్లు గెలుస్తారు. కాని రాతిగా పోయింతుందేమో చెప్పలేము.

* * *

### కోవూరు పడమర

గోపాలరెడ్డిగారితో ప్రకాశం గారి ... గారి ... పోటీచేస్తున్నారు. ... గెలుపుగారు. గోపాలరెడ్డిగారితో సంబంధపక్షాన పోటీకేగాని ప్రతిపక్షంకాలేదు. గెలుపుతేకపోయినా ... దక్కుతుంది.

* * *

### కోవూరు తూర్పు

బత్తిన రామకృష్ణారెడ్డి, రేబాల శంకరరెడ్డి, పోటీ చేస్తున్నారు. మూడోవంతు భాగం పంచాయితీ సభ్యులు ఎన్నిక కాకుంటే ఆ ప్రదేశంలో రాష్ట్ర కాంగ్రెస్ సభ్యుని ఎన్నిక జరుగదని వర్కింగ్ కమిటీ తీర్మాన ప్రకారం యీ స్థానం ఎన్నిక జరుగకపోతే అప్పటికి రామకృష్ణారెడ్డిగారు ప్రస్తుతం రాలేరు. ... అబ్బాయిరెడ్డిగారి ... రామకృష్ణారెడ్డి రాలేరు. ... ఎన్నికలు జరిగినా ... ఏ విధంగానూ యీ దఫా రామకృష్ణారెడ్డిగారికి ... ఎవరు గెల్చినా తమ పక్షంగానే వినియోగంగా రంగాగారికి ఓటు వేస్తారు.

* * *

### ఉదయగిరి

ఏనుగంటి కోటయ్య, కాశం వెంకటరెడ్డి పోటీ చేస్తున్నారు. బహుశా కోటయ్య గెలుస్తారు. ఈ ఓటు నిశ్చయంగా రంగాగారిది.

* * *

కావలిలోకోర్టు యింజంక్షను మీద వున్నదికాబట్టి యిప్పుడు ఎన్నిక లేదు.

* * *

### కందుకూరుదక్షిణం

జిల్లాబోర్డు ప్రెసిడెంటు వెంకటరామానాయుడు, సిద్ది కొండయ్యగార్లమధ్య పోటీ. ... ప్రసిద్ధులు యిద్దరున్నప్పటికీ వారి ... కార్యమే. పెనుమాకనాయుడుగారు కొందరు ... సపోర్టుచేస్తారు. ముసలివాడైనా ...

—తరువాయి 6 వ పేజీలో

## బహిరంగ లేఖలు

ఏ. సి. సుబ్బారెడ్డిగారు,
కాంగ్రెసు అధ్యక్షుడు,
ట్రంకురోడ్డు — నెల్లూరు

శేషసాయిపేటమీద కత్యాశిస్సులదాడి, హత్యా ప్రయత్నం జరిగి తొమ్మిది దినాలైయింది. జిల్లా కాంగ్రెస్ పేరుతో ఎవరూ వెళ్లి వారిని పరామర్శించి వారి భయసంకోచాలు తీర్చలేకపోవడం విచారకరం. అయితే మీరు ఎలక్షన్ సమరరంగంలో మునిగివున్న మాట మేము గమనించలేదు. మీరు

# భారతీ మార్టు

## (లిమిటెడ్)

మదరాసు — నెల్లూరు

( Arrival of Great Stocks of Latest Designs )

## ఫారిన్ హోల్ సేల్

| | | | | | |
|---|---|---|---|---|---|
| రాలీకలర్డు ప్లెయిన్‌వాయిల్ | 44" | గజం | రూ 2 | 10 | 0 |
| పైన్‌సూపర్ రాణీవాయిల్ | .. | | 3 | 0 | 0 |
| రంగూన్ కలర్‌వాయిల్ విత్‌కలర్ ఫ్లవర్సు | | | 4 | 14 | 0 |
| .. వైట్ బార్డరు | | | 4 | 14 | 0 |
| .. వైట్ విత్‌కలరు ఫ్లవర్సు | | | 4 | 14 | 0 |
| రిక్‌మల్ జపాన్ వైట్‌పాపులేన్ | | | 2 | 14 | 0 |
| ప్రింటెడ్ ఆర్గండీ | | | 4 | 14 | 0 |
| .. | 42 or 52 | | 4 | 4 | 0 |
| రాలీలాన్ | 44" | | 4 | 10 | 0 |
| రంగూన్ చిక్కన్ | .. | | 4 | 8 | 0 |
| కలర్ ఏర్క్రాడ్ షర్టింగ్ | 36" | | 2 | 4 | 0 |
| రుబియ వాయిల్ | | | 4 | 12 | 0 |

## రీటెయిల్ గూడ్సు

### (పెళ్లికూతుళ్లకు)

**చీరెలు రకాలు**

- లాంటే ప్రింటెడ్ చీరెలు
- కోయంబత్తూరు చీరెలు
- లాంటే ఏరోగ్రాఫ్ చీరెలు
- నినాన్ అటాచింగ్ చీరెలు
- జార్జెటు చీరెలు
- టిష్యూ చీరెలు
- కాశ్మీర్ చీరెలు
- నృత్ చీరెలు

**జాకెటు రకాలు**

- పేటన్‌క్రేప్
- నినాన్‌సిల్కు
- నినాన్ మైకాప్రింటు
- ఆర్గండీ ఎంబ్రాయిడరీ
- ,, చిక్కన్‌వాయిల్
- రంగూన్‌వాయిల్
- లాన్ ఫేబ్రిక్సు
- నినాన్‌ప్రింటు

బెంగుళూరు — బెంగాలు — కొల్లైగాల్ — కాంచీపురం

## బెనారస్ చీరెలకు మాత్రం 50% తక్కువ

### ( పెండ్లికుమారులకు )

- ట్రోపికల్ లినన్ షర్టింగ్
- రాలీ షర్టింగ్—గీరలు, ప్లెయిన్
- టూటాల్ స్ట్రైప్డు షర్టింగ్

**కోటింగ్**

- గాబర్డీన్
- ట్వీడ్
- శాటిన్

ఇంకా ఎన్నో చెప్పలేనన్ని రకాలు — చూస్తే కండ్లు భ్రమిస్తవి

Printer Publisher & Managing Editor N. V. Rama Naidu, Zamin Ryot Power Press, 170 Thipparajuvari St. Nellore.